నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 5 ఫిబ్రవరి 2023




## జాతీయ స్థాయి సదస్సులో జిల్లా పరిశోధకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సాహిత్యం ఒక మహా సముద్రం లాంటిదని శోధించే కొద్ది అనేక అంశాలు వెలుగులోకి వస్తాయని జిల్లా పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ , డాక్టర్ గుంటి గోపి అన్నారు. శనివారం రాజమండ్రి లో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం - నెల్లూరు, భారతీయ భాషా సంస్థ - మైసూరు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం - రాజమండ్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ "తెలుగు నీతి శతకాలు-సామాజిక దృక్పథం" అనే అంశంపై, డాక్టర్ గుంటి గోపి " పాలమూరు జిల్లా గ్రామనామాలు - సామాజిక సాంస్కృతిక దృక్పథం " అనే అంశంపై పత్రసమర్పణలు చేశారు. అనంతరం వీరికి సదస్సు సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ సెమినార్ సర్టిఫికెట్ లను అందజేశారు.

## నేడు పరిగి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు


నవతెలంగాణ మహమ్మదాబాద్



పిలిస్తే పలికే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జన్మదిన వేడుకలు. మండల కేంద్రంలోని ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అబిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, ఎంపీటీసీ గూళ్ళ చెన్నయ్య తెలిపారు.

# కీర్తనల క్షేత్రం మన్యంకొండ

- మన్యంకొండలో పోటెత్తి భక్తులు
- ప్రారంభమైన రెండో తిరుపతి బ్రహ్మోత్సవాలు



సన్‌డే స్పెషల్

**హనుమాన్ దాస్ కీర్తనలు, వేపూరి సంకీర్తనలు, కర్ణాటక కీర్తనలకు కేంద్రంగా క్షేత్రంగా 19వ శతాబ్దంలో విరజిల్లిన మన్యంకొండ నేడు పుణ్యక్షేత్రంగా నిలిచింది. తమిళ ప్రాంతం నుంచి వలస వచ్చిన అలహరి వంశస్థులు ఇక్కడే నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతున్నది. పాటలు. భక్తితో రాసిన కీర్తనలు నేడు మన్యంకొండ చరిత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు జనవరి 31 నుంచి మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతాయి. మన్యంకొండ జాతరపై ప్రత్యేక కథనం.**

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు గుట్టపై దిగువ కొండవద్ద అలమేలు మంగతాయారు కొలువు దీరారు.దేవస్థానం సమీపంలో మునులు తపస్సు చేసినందువల్ల మునులకొండ అని పేరు వచ్చింది. అదే కాలక్రమేణా మన్యంకొండగా మారింది. సుమారు 600 సంవత్సరాల చరిత్రగల ఈ దేవస్థానంలో తవ్వని కోనేరు, చెక్కని పాదాలు, ఉలి ముట్టని విగ్రహం...

**ప్రత్యేకతలు** : ఆహ్లాదభరిత వాతావరణం...ఎత్తైన గుట్టలు, పచ్చనిచెట్లు,పక్షుల కిలకిలలు, ప్రశాంత వాతావరణం.

**దేవస్థానం చరిత్ర...**

దాదాపు 600 సంవత్సరాల క్రితం తమిళనాడులోని శ్రీరంగం సమీపంలోగల అళహరి గ్రామ నివాసి అళహరి కేశవయ్య కలలో శ్రీనివాసుడు కనిపించి కృష్ణానది తీరప్రాంతంలోగల మన్యంకొండపై నేను వెలిసి ఉన్నానని, కావున నీవు వెంటనే అక్కడికి వెళ్లి నిత్య సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించి అంతర్ధానం అయ్యారట. అళహరి కేశవయ్య తమ తండ్రి అనంతయ్యతోపాటు కుటుంబసభ్యులతో కలిసి మన్యంకొండ సమీపంలోగల కోటకదిరలో నివాసం ఏర్పరుచుకొని గుట్టపైకి వెళ్లి సేవ చేయడం ప్రారంభించారు.వీటితోపాటు దేవస్థానం మండపంలో ఆంజనేయస్వామి, గరుడాళ్వార్ విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. హనుమద్దాసుల కీర్తనలతో ఖ్యాతి...అళహరి వంశానికి చెందిన హనుమద్దాసుల వారి కీర్తనలతో మన్యంకొండ ఖ్యాతి గడించింది. హనుమద్దాసుల వారు స్వామివారికి సంబంధించి దాదాపు 300 కీర్తనలు రచించారు. గద్వాల, వనపర్తి సంస్థానాధీశులు మన్యం కొండకు వచ్చి స్వామివారిని దర్శించుకోవడంతోపాటు స్వామివారి ఉత్సవాలకు తమ సైనికులతో కలిసి ప్రతి ఏడాది మన్యం కొండకు వచ్చి స్వయంగా స్వామివారికి సేవా కార్యక్రమాలు నిర్వహించేవారని చెబుతారు. ప్రతి శనివారం తిరుచ్చిసేవ, ప్రతి పౌర్ణమికి స్వామివారి కళ్యాణమ హోత్సవాన్ని నిర్వహిస్తారు.

**నిత్యకల్యాణం.. పచ్చతోరణం....**

మన్యంకొండ దిగువ కొండవద్ద అలమేలు మంగమ్మ గుడి ఉంది. ఏటా అమ్మవారి సన్నిధిలో వందలాది వివాహాలు జరుగుతాయి.

**స్థలపురాణం** : అలమేలు మంగతాయారు దేవ స్థానానికి 58 ఏండ్ల చరిత్ర ఉంది. 1937లో అప్పటి నైజాం సర్కార్ దేవస్థానం నిర్మాణానికి దిగువ కొండ వద్ద 42 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇదిలా ఉండగా ఆళహరి రామయ్యకు స్వామివారు కలలోకి వచ్చి అమ్మవారి దేవస్థానాన్ని తిరుపతి మాదిరిగా దిగువకొండ వద్ద నిర్మిం చాలని సూచించారు. దీంతో 1957-58 సంవత్సరంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు.

### ఎలా వెళ్లాలి..?

హైదరాబాద్ నుంచి నేరుగా మన్యంకొండకు ఆర్టీసీ బస్సులున్నాయి. కర్నూల్ నుంచి వచ్చే భక్తులు జడ్చర్లలో దిగి మహబూబ్‌నగర్ మీదుగా మన్యంకొండకు చేరుకో వచ్చు. లేకుంటే భూత్పూర్‌లో దిగితే మహబూబ్‌నగర్ మీదుగా మన్యంకొండకు చేరుకోవచ్చు. రైలులో రావాలంటే మహబూబ్‌నగర్ , దేవరకద్ర మార్గమధ్యలోని కోటకదిర రైల్వేస్టేషన్‌లో దిగితే అక్కడి నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ దేవస్థానం ఉంది.

## గ్రామీణాభివృద్ధి ప్రభుత్వం పెద్దపీట

- జడ్పీవైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య



నవ తెలంగాణ - జడ్చర్ల

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్పివైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని బండ మిదిపల్లి గ్రామంలో అండర్ డ్రయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మూడు లక్షల రూపాయలతో అండర్ డ్రయినేజ్ పనులు చేపడుతున్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలలో అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్ నాగరాజు, ఎంపీడీఓ ఉమాదేవి, జగదీష్, గ్రామ కార్యదర్శి,పార్వతమ్మ, పాండు. శ్రీను, వెంకటేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువులో ప్రతి విద్యార్థి విజయం సాధించాలి

- సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ




నవతెలంగాణ- మహబూబ్ నగర్

చదువులో ప్రతి విద్యార్థి విజయం సాధించాలని లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని సీబీఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్య అవగాహన అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వెనుకబడిన ప్రాంతం వారమని చిన్న కుటుంబం నుంచి వచ్చినామనే భావన వదిలేసి లక్ష్యం కోసం ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు.సమాజ నిర్మాణములు ఇంజనీరింగ్ పాత్ర చాలా కీలకమన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజ అవసరాలను తీర్చగలుగుతారని తెలిపారు. బైపిసి చదివిన వారు సైన్స్ ప్రశ్నలతోనే మొదలవుతుందని కానీ ఇంజనీరింగ్ విద్య సమాజానికి పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఇంటర్ విద్య చాలా కీలకమని రెండు సంవత్సరాలు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిగమించవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జేపీఎంసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె రవికుమార్, సిబిఐటి మాజీ ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ' ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతాం '



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతానని టీచర్స్ ఎమ్మెల్ సీ అభ్యర్థి మారం పెళ్లి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర,సీసీ కుంట మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం తరపున హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా లో జరుగు టీచర్ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్నాన్ని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ జీఓ .317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యకు బడ్జట్ లో 30 పర్సెంట్ నిధులు కేటాయించాలని కోరారు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల పిల్లలు అధికంగా చదువుకునే పాఠశాల నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం స్టేట్ ప్రధాన కార్యదర్శి దానయ్య మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, వ్యవస్థాపక అధ్యక్షులు పెంట అంజయ్య, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమాకాంత్, అశోక్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్** : రాజపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ముష్టి బాలమ్మ(75) అకస్మాతుగా మర ణించారు. ఈ విషయాన్ని బీఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. బాలమ్మ మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భరత్ రెడ్డి,శ్రీను,నారాయణరెడ్డి, శ్రీరాములు, శ్రీరాములు, సత్యనారాయణ, శ్రీను, సురేందర్, సత్య నారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలొని మల్లేపల్లి గ్రామములో ఆవ కృష్ణయ్య(61) అకస్మాత్తుగా మృతి చెందారు.ఈ విషయన్ని పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపి, అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, సర్పంచ్ శ్యాంబాయ్ అశోక్ జీ, మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఆల్వాల శ్రీశైలం, ఆవ రాములు, దండు రంగయ్య, చెన్న రెడ్డి, రామస్వామి, ఆవ సాయిలు, దండు బాలస్వామి, అల్లే యాదయ్య, గజ్జి శంకరయ్య ఆవ మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : జెడ్పీటీసీ



**మిడ్జిల్** : గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ శశిరేఖ బాలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లతో కలిసి 20 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను సర్పంచులు, ఎంపీటీసీలు ,అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు.మారుమూల ప్రాంతాలైన గ్రామాలకు, గిరిజన తండాలో కూడా బీటీ రోడ్లు మంజూరు చేశారని వారు పేర్కొన్నారు, అభివృద్ధి చేస్తున్న పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు కృష్ణారెడ్డి, విష్ణు,వాసు రెడ్డి దశరథం చారి, వెంకటయ్య చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత

**గండీడ్** : మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుర్వ. మొగులమ్మ అగ్ని ప్రమాదంతో గాయాలై జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పులమహేశ్ రెడ్డి స్థానిక నాయకుల ద్వారా వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు, నాయకులు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు

**రాజాపూర్** : జనహృదయనేత జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు, ప్రజా ప్రతినిధులకు అన్ని మండలాల యూత్ వింగ్ నాయకులకు గ్రామ యువ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జడ్చేర్ల మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 993 రక్తదానం చేసిన వారిని అభినందించారు.

## ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభం

**గండీడ్** : మండలపరిధిలోని జిన్నారం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్. రాంప్రసాద్ ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 42 పశువులకు గర్భకోశ పరీక్షలు, 25 దూడలకు నటల నివారణ మందులు వేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాజప్ప మండల రైతు బంధు అధ్యక్షులు గోపాల్ ,గ్రామ రైతుబంధు అధ్యక్షులు చంద్రయ్య మంగమ్మ రాములు, మల్లయ్య ,గోపాల్ ,నిరంజన్ పాల్గొన్నారు.

## 'విద్యను నిర్వీరం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం '

**మిడ్జిల్** : తెలంగాణ రాష్ట్రంలో విద్యను తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఇన్చార్జి ఎంపీపీ తిరుపతమ్మ రవి గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మల్లాపూర్, కొత్తూరు, పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. కొత్తూరు పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒకరు సెలవుపై ఎల్లగా ఒకే ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు విద్యార్థులకు చదువుకోవడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి మంజుల దేవితో చరవాణిలో మాట్లాడి కొత్తూరు పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని నియమించాలని సూచించారు. ఎంపీపీ వెంబడి కిషన్ మోష జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ రామచంద్రారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు మహేంద్ర చారి సుకుమారు రెడ్డి అభిషేక్ గ్రామస్తులు ఉన్నారు.

# క్యాన్సర్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

- జీబిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా క్యానర్ నిర్ధారణ పరీక్షలు
- మహిళా సాధికారతతో పాటుగా మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక కార్యాచరణ
- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు




నవ తెలంగాణ- అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లాను క్యాన్సర్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శనివారం జీబిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలకు, విద్యార్థినులకు క్యాన్సర్ నివారణపై జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్‌తో కలిసి అవగాహనా సదస్సును నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాల రాజు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి బారినపడి అనేకమంది మహిళలు, పురుషులు తమ ప్రాణాలను కొల్పోతున్నారన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికే ప్రాధాన్యత ఇస్తారని అలాగే క్యానర్ మహమ్మారిపై మహిళలంతా తమ తమ ఇంటి నుండే క్యాన్సర్ మహమ్మారిపై పోరాటాం చేయాల్సిన పరిస్థితి ఆసన్నమైందని పిలుపు నిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంతో పాటు, జిల్లాలో మహిళలు ఎవ్వరు క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు జీబిఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పర్సన్ గువ్వల అమల ముందుకు రావడాన్ని అభినందిస్తూ తనవంతుగా పూర్తి సహాయ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దీనికొరకు హైదరాబాద్ అంకురం ఆసత్రి నుండి ప్రముఖ గైనకాలజిస్టును పిలిపించి నేడు మహిళలకు మహిళలకు వచ్చే వివిధ రకాల క్యాన్సర్లు, వాటి లక్షణాలు, నివారణ చర్యలను అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం ట్రస్ట్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ నిర్ధా రణ పరీక్షలు నిర్వహించేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ అనే మహమ్మరిని కలిసికట్టుగా పనిచేస్తే ఖచ్చితంగా నివారించవచ్చున్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అని ఒక ప్రత్యేకమైన రోజును ఫిబ్రవరి 4న చేసుకొసుకొవాలని తెలిపారు.జిల్లాలో నిర్వహిస్తున్న కంటి పరీక్షల మాదిరిగానే మహిళలకు క్యాన్సర్ గుర్తింపు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు తమ తోటి వారి ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తూ తమ ఆరోగ్యం ను మర్చిపోతారని అలాకాకుండా తమ ఆరోగ్యం పట్ల సైతం అంతే జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యాంగా ఆరోగ్య సమస్యలపై తోటి మహిళలు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో చర్చించుకోవాలని సూచించారు. జీబిఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ డా. గువ్వల అమల మాట్లాడుతూ ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతతో పాటుగా మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ పై మహిళలకు అవగాహన, స్క్రీనింగ్ అనంతరం అసలు క్యాన్సర్ రాకుండా ఉండేందుకు వ్యాక్సిన్ ఉప్పించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకురం ఆసుపత్రి డా. సత్యశ్రీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, ఆర్డీవో పాండు నాయక్, తహసీల్దార్ జే. కృష్ణయ్య, ఎన్నారైలు జగదీశ్వర్, బస్వ శంకర్, మేదా ఇనిస్ట్యూట్ అధ్యక్షులు చిరంజీవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, ఎంపీపీ. శాంతబాయి లోక్యా నాయక్, ఎంపీపీలు, జడ్పీటీసీలు ,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : జడ్పీటీసీ

నవ తెలంగాణ- మిడ్జిల్

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని జడ్పీటీసీ శశిరేఖ బాలు, ఇంచార్జి ఎంపీపీ తిరుపతమ్మ రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సెంటిమెంట్ మేరీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో లక్ష్యాన్ని ఎంచుకొని చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

విద్యాశాఖ మంత్రిగా ప్రణీత్ ,ఎమ్మెల్యేగా అక్షయ్, డీఈవోగా వర్ధిని , డిప్యూటీ డీఈఓగా ఎలీనా, తహసీల్దారుగా గణేష్ మండల విద్యాధికారి నరేష్ పాఠశాల చైర్మన్ జోనాథన్, కరస్పాండెంట్ ముబీన్, ప్రిన్సిపల్ నైసీ సెరెనా, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, 58 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు అయినారు. ఈ కార్యక్రమంలో సెంటిమెంట్ కరస్పాండెంట్ జోసెఫ్, ప్రిన్సిపల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ లింగం, ఉపాధ్యాయులు జాన్ ప్రకాష్, సుకుమార్, ప్రవీణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి '

**మహబూబ్ నగర్** : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ సల్మాన్ డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతూ శనివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.అనంతరం వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో కు అందజేశారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ సల్మాన్ మాట్లాడుతూ 2018లో బిఆర్ఎస్ మేనిఫెస్టో నిరుద్యోగులకు నెలకు రూ.3016 లు నిరుద్యోగ భృతిగా చెల్లిస్తామని మేనిఫెస్టోలో చేర్చి యువతను మోసం చేసినట్లు ఆరోపించారు. నాలుగేళ్ల గడిచినా ఇప్పటివరకు నిరుద్యోగ భృతి చెల్లించలేదని విమర్శించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్. రవీందర్, సంధ్య, అనిల్ కుమార్ రెడ్డి. సంజీవరెడ్డి. పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో 10 శాతం విద్య కేటాయించాలి: ఏఐఎస్ఎఫ్

**మహబూబ్ నగర్** : బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 1964లో ఏర్పాటు చేసిన కొఠారి కమిషన్ సిఫారసుల మేరకు విద్యకు పది శాతం కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు.శనివారం నవతెలంగాణతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో లో 2.6 కేటాయించడం విద్యార్థి వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని అన్నారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నదని ఆరోపించారు.

## ' నేరస్తులపై పీడీ చట్టం జాగ్రత్తలు తీసుకోవాలి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నేరస్తులపై పిడి చట్టం నమోదు చేయవలసిన సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ రంజాన్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల యూనిట్ అధికారులు, డీజిలు మరియు ఐజీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరస్తులపై పీడీ చట్టం నమోదుకు తీసుకోవలసిన చర్యలు, ఫంక్షనల్ వర్టికల్ ఖచ్చితమైన అమలు గురించి, కేసుల విచారణలో పురోగతి గురించి పలు సూచనలు చేశారు. హైకోర్టు స్పెషల్ జిపి ముజీబ్ కేసుల విచారణ గురించి వివరించారు. మహబూబ్ నగర్ పోలీస్ ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జోగులాంబ జోన్-చౌహన్, మహబూబ్ నగర్ కె నరసింహ, నాగర్ కర్నూల్ ఎస్పీ.మనోహర్ , గద్వాల ఎస్పీ కె.సృజన,నారాయణపేట ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క నేరస్తుడుకూడా శిక్ష నుండి తప్పించుకోకూడదు: ఎస్పీ




**మహబూబ్ నగర్** : జిల్లాలో ఒక్క నేరస్తుడు కూడా శిక్ష నుంచి తప్పించుకోకూడదని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో , కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేర రహిత సమాజంగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని, న్యాయ శాఖా వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలన్నారు. నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో (జనార్దన్ , డీఎస్పీ శ్రీ వెంకట రమణ రెడ్డి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో దొంగతనం చేదించిన పోలీసులు



**జడ్చర్ల** : పట్టపగలే ఇంట్లో దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందడంతో రంగంలో దిగిన పోలీసులు కేవలం గంటల వ్యవధిలో చోరీ కేసు చేధించి శభాష్ అనిపించారు. జడ్చర్ల సిఐ రమేష్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. హౌసింగ్ బోర్డ్ లో నివాసం ఉంటున్న మహమూద అమిత్ దంపతుల ఇంట్లో శనివారం మధ్యాహ్న సమయంలో దొంగతనం జరిగిందని 4 వేల రూపాయల నగదు ఎనిమిది తులాల బంగారు పతులాల వెండి గొలుసులు పోయాయని తమకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. సుమారు ఒంటిగంట ప్రాంతంలో తమకు ఫిర్యాదు రావడంతో పట్టపగలే ఇలా చివరి జరగడం ఛాలెంజ్ గ తీసుకున్న తాము సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించగా. హమీద్ చెల్లెలైన సైదా బేగం మంగళవారం సి టెట్ ఎక్సమ్ రాసేందుకు హైదరాబాద్ వెళ్ళగా తన నగలు ఇంట్లో పెట్టిందన్నారు. శనివారం వచ్చిన చెల్లెలు సైదా కు వదిన మహమూద ఇంట్లో చోరీ జరిగిందని ఆమె నగలతో పాటు తన నగలు కూడా పోయాయంటూ లబోదిబోమని ఏడిసింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు ఇంట్లో పరిస్థితి పరిశీలించి బీరువా తాళం వేసి ఉండడంతో అందులో నగల వస్తువులని కింద పడి ఉండడంతో అనుమానం ఇంటి దొంగల పై పడింది అన్నారు. వెంటనే క్లూస్సింగ్ సమాచారం అందించడంతో వాళ్ళు వచ్చేలోపే ఇంటి వెనకాల సందులో బంగారు వెండి నగదు తో కూడిన కవర్ అక్కడ వదిలేలినట్టు గుర్తించారు. దీంతో బాధితులను పిలిచి వారి నగలు నగదు చూపించి అందించడం జరిగిందన్నారు. బాధితులకు సత్వర న్యాయం చేసిన పోలీసులను కాలనీవాసులు 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహన్ సాల్వాలతో సన్మానించి అభినందించారు. బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**నవతెలంగాణ- వనపర్తి రూరల్**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఉమెన్ నాగవరం నందు క్యాన్సర్ పైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ తేజ స్ నందు లాల్ పవర్ డి యం హెచ్ ఓ రవిశంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన శరీరంలో కనవిభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి కొన్ని కారణాలవల్ల ఆ కణాలు నియంత్రణ కోల్పోయి చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కన్నా సమూహాలను కణితి గా మారుతాయి తెలంగాణలో క్యాన్సర్ వ్యాధి అధికంగా విజృంభిస్తుంది చాలా పెరిగింది. 2022 సంవత్సరంలో 49983 మంది నిర్ధారణ కాగా 279 మంది మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రవీందర్ సాయి రెడ్డి విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈవిఎం. గోదామును కలెక్టర్ తనిఖీ

**నవ తెలంగాణ వనపర్తి**



ప్రతినెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వనపర్తి తహశీల్దార్ కార్యాలయం ఆవరణ లోని ఈవిఎం. గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ.వీ.ఎం. గోదాము వద్ద భద్రత కట్టుదిట్టంగా కొనసాగించాలని సూచించారు. అలాగే ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పద్మావతి, యం.ఆర్.వో రాజేందర్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సీపీఐ(ఎం) నాయకులు



**నవ తెలంగాణ -వనపర్తి**

ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా ఇటీవల వనపర్తికి వచ్చిన నూతన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ మర్యాదపూర్వకంగా శనివారం కలిసిశారు. కలెక్టర్‌కు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు పరమేశ్వర చారి ఉన్నారు.



## వరి సాగు జాగ్రత్తలపై అవగాహన

**నవతెలంగాణ- అమరచింత**

వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ సహాయ సంచాలకు దామోదర్ రైతులకు అవగాహన కల్పించారు. శనివారం అమరచింత మండలం పరిధి లో నాగల్ కడుమూరు గ్రామంలో రైతు వేదికను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో ఉన్న రైతులకు వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల పొలాలను పరిశీలించారు. అందులో భాగంగా రైతు పొలాల్లో జింకు లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు రామేశ్వరమ్మ శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ హరితరెడ్డి, గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించాలి

**నవతెలంగాణ- పెబ్బేరు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2023 - 24 బడ్జెట్లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి 5వేల కోట్ల రూపాయలు కేటాయించాలని గౌడజన గీతకార్మిక తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పెబ్బేర్ లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, సెంటు భూమి కూడా లేకుండా వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న వారు లక్షలాదిమంది ఉన్నారు అని అన్నారు. ప్రమాదమని తెలిసి కూడా బ్రతుకుతెరువు కోసం వృత్తిని చేస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 550 మంది ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడ్డారని, వీరిలో 90 మంది చనిపోయారని గుర్తు చేశారు. 460 మంది వికలాంగులు అయ్యారని, ఇంత ప్రమాదాలు ఏ వృత్తిలో లేవు అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గీత కార్మికులకు ఎలాంటి రుణ సౌకర్యం కల్పించలేదు గత బడ్జెట్ ప్రసంగములో ఆర్థిక మంత్రి హరీష్ రావు 100 కోట్లు కేటాయించామని చెప్పారు కానీ ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు అన్నారు. అవి వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలి అని, సభ్యులందరికీ ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు ఇవ్వాలి అని, వృత్తికి ఉపయోగపడే విధంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి అని, అన్ సీజన్ లో ఇతర పనులు చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పించాలి అని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి అని, రాబోయే బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి సొసైటీలకు భూమి, కల్లు కు మార్కెట్ , నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



**నవతెలంగాణ- అమరచింత**

బడ్జెట్ సమావేశాల్ల లో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని నేడు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి బి వెంకటేష్, పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు అరెస్టు చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలోని పిడిఎస్యు నాయకులను అరెస్ట్ చేయడం తగదని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈరోజు హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని కి వెళ్లకుండా పిడి ఎస్ యు నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. అరెస్టు చేసి అమర్చిత పోలీస్ స్టేషన్లో ఉంచడం సరైన పద్ధతి కాదన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది వెంటనే నియామాపకాలను చేపట్టాలని వారు అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలి, పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేసి విడుదల చేయాల నీ వారు డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన పిడి ఎస్ యు నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**నవ తెలంగాణ- కొత్తకోట**

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు డిమాండ్ చేశారు. శనివారం డిఎస్పీ ఆనంద్ రెడ్డికి కేవీపీఎస్ కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రాములు డిఎస్పీకి వివరిస్తూ ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో సర్పంచ్ అతని అనుచరులు కలిసి ఎస్సిలపై మూక దాడి చేశారని చెప్పారు.సర్పంచ్ ఎస్సి కాలనిలో మురుగునీరు పారుతున్న కాల్వపై కాల్వర్టు నిర్మించమని చెప్పి పనులు చేస్తుండగా ఎస్సి వార్డు మెంబర్ కాలనీ వాసులపై సర్పంచ్ అతని అనుచరులు దాడి చేశారని వివరించారు. ఈ విషయంపై కేసు నమోద్ చేసి విచారణ కూడా జరిపారు కానీ ఇప్పటి వరకు సర్పంచ్ అతని అనుచరులను అరెస్ట్ చేయలేదని చెప్పారు.ఈ కేసుపై పూర్తిస్థాయిలో న్యాయ విచారణ చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు అజయ్, పిన్నంచర్ల మాజీ సర్పంచ్ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మానస, వామపక్షాల నాయకులు సత్యం, రాబట్, వెంకటయ్య, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర స్ఫూర్తితో న్యాయ సేవలు అందించాలి

- హైకోర్టు న్యాయమూర్తి, వనపర్తి జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, జస్టిస్ సూరేపల్లి నందా

**నవ తెలంగాణ వనపర్తి**



స్వాతంత్ర స్ఫూర్తితో సమాజంలోని ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలు అందించాలని తెలంగాణ హైకోర్టు జడ్జి, వనపర్తి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా సూచించారు. శనివారం వనపర్తి జిల్లా న్యాయస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన వారే అధికంగా పాలన కొనసాగించారని, అంతకముందు కూడా స్వాతంత్ర ఉద్యమంలోనూ న్యాయ శాస్త్రం చదివిన వారి పాత్ర గణనీయంగా ఉండేదని గుర్తు చేశారు. మదన్మోహన్ మాలవ్య, లాలాలజపతిరాయ్, సురేంద్రనాథ్ బెనర్జీ, మోతిలాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితరులు న్యాయవాద వృత్తి నుంచి చురుకైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనకు కృషి చేశారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి ప్రధాని కూడా న్యాయ శాస్త్రం అభ్యసించిన వారే కావడం గమనార్యం అన్నారు. ప్రస్తుతం చట్టసభల్లో న్యాయ కోవిదులే ఎక్కువగా ఉన్నారని, వారే పాలన అందిస్తున్నారని వివరించారు. న్యాయవాద వత్తి సమాజంలో ఎంతో విలువైందని ఈ వృత్తి ద్వారా ఎంతో మందికి న్యాయ సేవలు అందించే అవకాశం కలుగుతుందని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ.లోక్ అదాలత్ బలోపేతానికి కృషి చేస్తున్నాయని గుర్తు చేశారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరుగు తుందని కక్షిదారులు అనడంలో నిజం ఉంద న్నారు.న్యాయమూర్తులు, న్యాయవాదులు కేసుల సత్వర పరిష్కారానికి తమ వంతు బాధ్యత వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లా కోర్టులో వసతుల కల్పనకు ప్రణాళికలు తయారు చేసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. అంతకుముందు మహిళా న్యాయవాదుల వసతుల గది, కోర్టు ఆవరణలో నిర్మించిన సిసి రోడ్డు, న్యాయ సేవల హెల్ప్ డెస్క్‌ను వారు ప్రారంభించారు. అనంతరం గద్వాల, వనపర్తి న్యాయమూర్తులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి హబీబ్ అహ్మద్ ఖాన్, న్యాయమూర్తులు రజిని, రవికుమార్, శిరీష, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, కార్యదర్శి విజయభాస్కర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



# వైద్యం వికటించి నిండు గర్భిణి మృతి

- హాస్పిటల్ ఎదుట ఐద్వా, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ధర్నా
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని యాజమాన్యం హామీ



**నవ తెలంగాణ- వనపర్తి**

వైద్యం వికటించి నిండు గర్భిణి మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయ కులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. గోపాల్‌పేట మండలం ఏదుల గ్రామా నికి చెందిన స్వప్న తన భర్తతో హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఇదివరకే ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిన స్వప్న ప్రస్తుతం నాలుగు నెలల గర్భిణిగా ఉంది. ప్రస్తుతం వారికి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందున అభార్షన్ కోసం వనపర్తి డిపో సమీపం లోని వెంకటసాయి ఆసుపత్రిలో చేరింది. శుక్రవారం రాత్రి 07:00 గంటలకు వైద్యులు స్వప్నకు అభార్షన్ చేశారు. ఆపరేషన్ తరువాత 24 గంటల పాటు వైద్యుల పర్య వేక్షణలో ఉండాల్సిన స్వప్నను గాలికి వదిలేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఉదయం 4:00 గంటల సమయంలో స్వప్న (27) పరిస్థితి విషమించి మరణించింది. ఈ విషయం తెలుసుకున్న ఐద్వా, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు శనివారం వెంకట సాయి హాస్పిటల్ ఎదుట రోడ్డుపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం స్పందించి బాధిత కుటుంబ సభ్యులు, సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చర్చించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా రూ.15 లక్షలు ఆర్థిక సాయం చేసేందుకు యాజమాన్యం అంగీకరించింది. చర్చల అనంతరం లక్ష రూపాయల నగదుతో పాటు రూ.14 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.లక్ష్మి, సహాయ కార్యదర్శి సాయిలీల, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, రేణుక, కవిత, ఆకాశవేణి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంకు ఐదు లక్షలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్
- అర్హులైన వారందరికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాన్గల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**నవతెలంగాణ- పాన్‌గల్**

సొంత స్థలం ఉన్న నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణంకు ఐదు లక్షలు ఇవ్వాలని ,అర్హులైన వారందరికీ పోడు భూములకు పట్టాలివ్వాలని వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాన్గల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు నిధులు నియామకాల పేర సాధించిన స్వరాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణాలకు ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. పొడుభూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. దళిత బంధు 2022-23 బడ్జెట్ 17700 కోట్లు వెంటనే విడుదల చేయాలని, 2023-24 సంత్సరం బడ్జెట్ లో 20వేల కోట్లు దళిత బంధు కు కేటాయించాలని ఇతర సామాజిక వర్గాలకు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ యేసయ్యకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ(ఎం) కార్యదర్శి జి దేవేందర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర్ ఆచారి, నాయకులు భగత్ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, జిల్లా నాయకులు గుంటి వెంకటయ్య, నీలం ఆంజనేయులు ప్రజాసంఘాల నాయకులు మల్లేష్ ఆర్ నిరంజన్, భాస్కర్ ఎండి ఖాజా, భాస్కర్ గౌడ్ శివరాజ్, శేఖర్, రాములు, శ్రీను, సంపంగి రాములు, నిరంజనమ్మ లక్ష్మి, రాములమ్మ తదితరుల పాల్గొన్నారు.



# విద్యను నాణ్యతగా కార్పొరేట్ స్థాయిలో అందించడమే నా లక్ష్యం

**నవతెలంగాణ- అమరచింత**




విద్యను నాణ్యతగా కార్పొరేట్ స్థాయిలో అందించడమే నా లక్ష్యమని మక్తల్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మండల పరిధిలోని, కొంకని వానిపల్లి, నాగల్ కడుమూరు గ్రామాలలో పునర్నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలను గ్రామాల సర్పంచుల వెంకటన్న, రామేశ్వరమ్మ శ్రీనివాస్ గౌడ్‌ల అధ్యక్షతన ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పునర్ నిర్మాణం చేసిన ప్రభుత్వ పాఠశాలలను పునర్ వైభవం కు కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థు లకు అన్ని రకాల సదుపాయాలను టెస్ట్ బుక్ లను దుస్తులను క్రీడా సామాగ్రిని అన్ని రకాల సామాగ్రిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుందని విద్యలో నాణ్యతగా ఉండే విధంగా ప్రైవేటు పాఠశాలకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో విద్యను విద్యార్థులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను పునర్నిర్మాణం చేసి నాణ్యతతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లు రూపాయలను మంజూరు చేసి విద్యలో రాజీ లేకుండా విద్యార్థులకు విద్యను అందించాలని లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుక్క మాలతి, జెడ్పిటిసి మార్క్ సరోజ వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ రాజు, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, తహసిల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి, మండలం అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మండల ఉపాధ్యక్షులు జింక రవి, ప్రచార కమిటీ సభ్యులు ఎండి రఫీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజేందర్, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు వీరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పల్లె పల్లెలో ఎగరాలి పవన్‌నన్న జెండా

- జనసేన పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగలక్ష్మణ్ గౌడ్

**నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి**



పల్లె పల్లెలో పవన్ అన్న జెండా ఎగరాలని, యువతకే పాలనా పగ్గాలు ఇచ్చారని జనసేన పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగలక్ష్మణ్ గౌడ్ అన్నారు. బిజనపల్లి మండలం వట్టెం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తరం పోయి యువతకే పట్టం కట్టబోతున్నారని ఆయన చెప్పారు. నాగర్‌కర్నూల్ నియోజక వర్గం తెలకపల్లి, బిజనపల్లి మండలాల పరిధిలో 21 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. పల్లె పల్లెల్లో పవనన్న జెండా ఎగరాలని పాదయాత్ర చేస్తున్నానని పెర్కొన్నారు. పాదయాత్ర కు అపూర్వ ఆదరణ వస్తోందన్నారు. ముఖ్యంగా టీఆర్ఎస్, బీజేపీల పాలన అస్త వ్యవస్తంగా మారాయని ఆరోపించారు. అందుకే తెలంగాణలో పవన్‌పార్టీవైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని చేప్పారు. పాలకులు ఓట్ల తర్వాత ఏనాడు మావద్దకు రాలేదని మీరు రావడం మాకు సంతోషం కల్గిస్తోందని ప్రజలు ఆశీర్వదించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పాలకుల వైఫల్యం వల్లనే అభివృద్ధి కుంటు పట్టిందని మండిపడ్డారు. కార్యక్రమంలో హరినాయక్, బొట్యరమేష్, సుర్య రాజు నాయక్, వంశీరెడ్డి, లింగం నాయక్, బాలకృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగినేనిపల్లికి ఎమ్మెల్యే రాక

**వీపనగండ్ల :** మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మన ఊరు మనబడి నిర్మాణ పనులు పూర్తయ్యాయి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం 11:30 గంటలకు హాజరవుతున్నట్లు ఎంపీపీ కమలేశ్వరావు , జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సంగినేనిపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు వేణుమాధవ్ రెడ్డి వేరువేరుగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

**నవ తెలంగాణ- పెబ్బేరు**

పెబ్బేరు పురపాలక కేంద్రంలో జరిగే రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. శనివారం పురపాలికలో పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం వనపర్తి,పెబ్బేరు మధ్య రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అడ్డుగా ఉన్న ఇళ్లను తీసివేసేందుకు ఇంటి యజమానులతో మాట్లాడి పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి,మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్,3 వ వార్డు కౌన్సిలర్ పార్వతి మహేందర్ గౌడ్, మున్సిపల్ అధికారులు గణేష్ బాబు, రాజశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,భారతి గౌడ్ పాల్గొన్నారు.

## దళితులపైదాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**నవ తెలంగాణ- వనపర్తి రూరల్**

గణతంత్ర దినోత్సవం రోజున ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని దళితులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డిఎస్పి కార్యాలయంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరమణ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ సర్పంచి వెంకటేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మానస సత్యం రాబర్ట్ వెంకటయ్య శివరాములు డిఎస్పిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎస్సీ ఎస్టీ కేసులను నిర్వీర్యం చేసేందుకు గాను దళితులపై కౌంటర్ కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కేసును పూర్తిస్థాయిలో న్యాయ విచారణ చేపట్టి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలనివారు కోరారు.

## విద్యాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే చిట్టెం

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల యందు మన "ఊరు మనబడి" కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాఠశాల ఆధునీకీకరించబడిన గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్ట బడిన 'మన ఊరు మనబడి 'కార్యక్రమంలో మొదటిగా ఈ గ్రామంలోని పాఠశాలను ప్రారంభిస్తున్నామని అలాగే 180 పాఠశాలలకు 80 కోట్ల రూపాయలు మొదట విడతగా మంజూరయ్యాయని అందులో భాగంగా ఈ పాఠశాలలో మొదటిగా ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తల్లిదండ్రులలో పాత్ర కూడా ఉన్నదని పేర్కొన్నారు. ఎందుకంటే పిల్లలు రోజు బడికి పోయి వచ్చిన తర్వాత కనీసం 15 నిమిషాలు పాఠశాలలో ఏమి చెప్పారని, పిల్లలను అడుగుతూ ఉండాలని అప్పుడే వారి యొక్క విద్యలోన అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇదివరకున్న ముఖ్యమంత్రి ఎవరు ఇటువంటి కార్యక్రమాలు చేయలేదని ప్రస్తుతం మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు ప్రభుత్వ పాఠశాలలకు 12 అంశాలు తయారు చేయడం జరిగిందని, వాటిని విడతలవారీగా తీసుకువచ్చే పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు పదో తరగతి వారు పదికి పది పాయింటు తెచ్చి పాఠశాలకు విద్యార్థులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే తన బాల్యం విద్యాభ్యాసం గురించి తెలియజేశారు . అనంతరం గ్రామంలో 60 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఇటి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రశాంతి రాజు, జిల్లా విద్యాధికారి రవీందర్, మండల తాసిల్దార్ సింధుజ, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, మరియు మండల ఎంఆర్సిస్టాఫ్, ఎంపీపీ బంగారం శ్రీనివాసులు, వైసిపి కోటేశ్వర్,ఎంపిటిసి శ్యామల, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ రే చింతల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు చేన్నయ్య ,రామకృష్ణ,మండల బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్,గడ్డమీది శ్రీనివాసులు, యూసుఫ్, ఆనంద్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రజక భవన నిర్మాణ శంకుస్థాపనను విజయవంతం చేద్దాం

**నవతెలంగాణ - పెబ్బేరు**

శ్రీరంగపూర్ మండల్ శ్రీరంగపూర్ మండల కేంద్రంలోని స్థానిక రజక సంగం మండల నాయకులూ రాధాకృష్ణ ఆధ్వర్యంలో.సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ అతిధిగా వనపర్తి జిల్లా రజక సంగం అధ్యక్షులు విజయ్ జిల్లా సీషల్ మీడియా ఇంచార్జ్ నరసింహ పాల్గొన్నారు అనంతరం జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ శ్రీరంగపూర్ మండల్ కమిటీని త్వరలో ఏర్పాటు చెయ్యాలి మండల రజక కామినిటీ భవనం కోసం ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రజకుల పట్ల సానుకూలతతో ఉంది మేడిపల్లి పల్లి లో 5 ఎకరాలలో భూమిలో ఐదు కోట్లతో రజక ఆత్మగౌరవ భవనం నిర్మించనున్నది. నిర్మాణానికి ఈ నెల 6న భూమి పూజ కార్యక్రమం కేటీఆర్ చేతులతో మీదుగా శంకుస్థాపన ఉన్నదీ. కావున జిల్లా లోని అన్ని మండలాల రజకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరాల సర్పంచ్ రాధాకృష్ణా బాలరాజు శివ మల్లేష్ రాములు తాడితరులు పాల్గొన్న రు

## సీసీరోడ్డు పనులకు భూమి పూజ



**నవతెలంగాణ - తిమ్మాజిపేట**

మండల పరిధిలోని అప్పాజీపల్లిలో శనివారం ఉపాధిహామీ పథకం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తిరుపతమ్మ భూమిపూజ చేశారు. ఉపాధిహామీ పథకం నిధుల నుంచి ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలు సీసీ రోడ్డు పనులను చేపడుతుండగా మరో రూ. ఐదు లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ జల్లి తిరుపతమ్మ తెలిపారు. తమ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి సంధ్య, కో -ఆప్షన్ మెంబర్స్ రామచంద్రారెడ్డి, నారాయణ, వార్డ్‌మెంబర్స్ నర్సింహులు, కిరణ్‌కుమార్‌రెడ్డి, గ్రామస్తులు ఎల్లారెడ్డి, రంగయ్య, ఎల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహాలకు ఆహ్వానం



**నవతెలంగాణ - తిమ్మాజీపేట**

ఈనెల 12న ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక వివాహాలకు ఆహ్వాన పత్రికలను శనివారం మండలంలోని ఇప్పలపల్లి ఆవంచ గ్రామాల్లో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి అందజేశారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంటి వద్ద 225 మంది జంటలకు పెళ్లిళ్లు చేస్తున్నారని జిల్లా కేంద్రంలో జరిగే వివాహాల్లో పాల్గొని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు అజయ్, మణెమ్మ నాయకులు పాండు, రంగారెడ్డి, రాములు, శ్యామ్‌యాదవ్, గోపాల్, ఆంజనేయులు ఉన్నారు.

## నేటినుంచి హత్ సే హత్ జోడోయాత్రా

**నవ తెలంగాణ- వంగూరు**

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు భారత్ జూడోయాత్ర ద్వారా రాహుల్‌గాంధీ ఆశయాలను ప్రతి ఇంటికి తీసుకుపోవాలని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాత్‌సే జోడోయాత్ర మండలంలో నేటి నుంచి ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేశినేని పండిత్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం లో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గడపగడపకు తిరగనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రతి ఒక్కరూ కదలి రావాలని కోరారు.

## అంగన్వాడీలో బాలామృతం, అక్షర అభ్యాసం ప్రారంభం



**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**

మండల పరిధిలోని గంట్రావుపల్లిలో శనివారం అంగన్వాడీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ పగడాల చిన్నయ్య, మండల వైస్ ఎంపీపీ దీపికలక్ష్మణరావు నిరుపేదపిల్లలకు అక్షరాభ్యాసం, బాలామృతాన్ని, బాలింతలకు పౌష్టికాహారాన్ని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగనవాడి నుంచి ప్రభుత్వం అందించే చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని, బాలామృతాన్ని, అదేవిధంగా బాలింతలకు ఇచ్చే గుడ్లు, పౌష్టికి ఆహారం సరియైన వేళలో వాడి పండంటి బిడ్డలకు జన్మనివ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణరావు, అంగన్వాడీ సెంటర్ టీచర్ మనిషా, అంగన్వాడి ఆయా తిరుపతమ్మల, పలువురు గర్భిణులు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎక్కాలపై క్విజ్ పోటీలు

**నవతెలంగాణ -అచ్చంపేట**

టీపీఎస్ ఉప్పునుంతల ప్రభుత్వ పాఠశాలలో మొదటి శనివారం సందర్భంగా విద్యార్థులకు ఎక్కాలపై క్విజ్‌పోటీలు నిర్వహించారు. విద్యార్థులను 5 గ్రూపులుగా చేసి 20 ఎక్కాలపై క్విజ్ నిర్వహించారు. ప్రతిభ కనభరిచిన గాజుల గౌతమ్ గ్రూప్ సభ్యులకి పెన్నులు బహుమతి ఇచ్చి ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, వెంకటేష్, మాట్లాడుతూ.. గణితంలో రాణించాలంటే ఎక్కాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఎక్కాలు వస్తేనే గుణకారం, భాగహారం ప్రక్రియలు సులభంగా చేయగలరని సుచించారు. విద్యార్థులు నేర్చుకొన్న గణిత జ్ఞానాన్ని రోజూవారీ గణిత స మస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవాలని సూచించారు.

## పీఈటీలను పదోన్నతులు ఇవ్వాలి

**నవ తెలంగాణ- కందనూలు**



పండిత పీఈటీ, జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు విజయకుమార్, శ్రీనివాసులు, శేఖర్‌బాబు పాల్గొని శనివారం పండిత పీఈటీ లను వెంటనే పదోన్న తులు ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 30సంవత్సరాల నుంచి పండిత పీఈటీలు శ్రమదోపిడికి గురి అవుతూ... ఉన్నత పాఠశాలలో సమాన పనికి సమాన వేతనం తీసుకోలేక నిర్లక్ష్యానికి గురవుతున్నారని తక్షణమే సీఎం కేసీఆర్ మహాసభలలో ఇచ్చిన హామీ నెరవేర్చి 110 జీవోను అమలుపరుస్తూ పండిత పీఈటీలందరికీ పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండిత పీఈటీలు, జేఏసీ జిల్లా నాయకులు విజ య్‌కుమార్, శ్రీనివాస్‌శేఖర్, రవికుమార్, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఐ కాల్వలో పడి రైతు మృతి

**నవతెలంగాణ - తిమ్మాజిపేట**

మండల పరిధిలోని ఆవంచ గ్రామానికి చెందిన అమ్మపల్లి నరసింహ (55) అనే రైతు మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కేఎల్ఐ కాల్వ ద్వారా శుక్రవారం తన వరి చేనుకు నీరు పంపే క్రమంలో మోటర్ పైపు ద్వారా నీరు రాకపోవడంతో పైపును సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడిపోయాడని రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో శనివారం మధ్యాహ్నం మోటర్ పక్కనే నీటిపై శవమై తేలాడు. భార్య అమ్మపల్లి సత్తెమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నవతెలంగాణ- అచ్చంపేట**

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు అంగన్వాడీల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలంటూ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ పార్వతమ్మ మాట్లాడారు.. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, రూ. 5లక్షలు ఇవ్వాలని, ఆయాలకు మూడు లక్షలు ఇవ్వాలన్నారు. 2018 సంవత్సరంలో అక్టోబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం పెంచిన జీతం టీచర్లుకు 1500 రూపాయలు, ఆయాకు 750 రూపాయలు మినీ టీచర్‌కు 1250 ఇవ్వాలన్నారు. 2017 నుంచి ఇన్‌చార్జి అలవెన్సులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ప్రమాదబీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పైన పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు పద్మ, వెంకటమ్మ, రాజేశ్వరి, భారతమ్మ, చంద్రకళ, భారతి, షాహిదా, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్‌నాయక్, దేశా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ రూ. 5 లక్షలు ఇవ్వాలి

- తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి
- 60 వేల నిరుపేదలు గుడిసెల్లోనే జీవనం
- 28 లక్షల ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ

**నవతెలంగాణ -కొల్లాపూర్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28లక్షల నిరుపేదలు ఇళ్లస్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుడిసెల్లో జీవిస్తున్న వారికి మూడు లక్షలు నిర్మాణాలకోసం ఇస్తామని నేటివరకు ఇవ్వలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం పురపాలక సంఘంపరిధిలోని సీపీఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 156మంది ఇండ్లులేని నిరుపేదలతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ ప్రజా సంఘ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఆర్డీవో హనుమన్ నాయక్‌కు డబుల్‌బెడ్రూం ఇండ్లు గుడిసెల్లో ఉన్న నిర్మాణాలకోసం రూ. 3 లక్షల కోసం వినతిపత్రం అందించారు. అక్కడినుంచి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అక్కడ ధర్నా చేపట్టారు. తాసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐ గోవింద్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. కార్యాలయంలో డబుల్ బెడ్రూం ఇండ్లకోసం గుడిసెల్లో జీవిస్తున్న లబ్ధిదారులు నుంచి దరఖాస్తులు చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇండ్లస్థలాలు, డబుల బెడ్రూంలు ఇస్తామని కేసీఆర్‌హామీ ఇచ్చారని, అవినేటీ వరకు నెరవేర లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28లక్షల ఇండ్లస్థలాలకోసం దరఖాస్తులు పెట్టుకు న్నారని వారు తెలిపారు. నిరుపేదలకు 120గజాల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నామన్నారు. దాదాపు 60వేలమంది ఇళ్లస్థలాలు లేని వారు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ శాసన




సభ సమావేశాల సందర్భంగా అర్హులందరికీ ఇండ్లస్థలాలు, రూ. 5 లక్షలు ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ప్రత్యేకబడ్జెట్ నిధులను కేటాయించాలని డిమాం డ్ చేశారు. ఇదివరకే డబుల్‌బెడ్రూంలు నిర్మించి ఉన్న వాటికి నిరుపేదలకు వెంట నే పంపిణీ చేయాలన్నారు. కొల్లాపూర్ లో ఇండ్ల స్థలాలకు 10 ఎకరాల భూమి ఉందని, వెంటనే నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. 9న ఇందిరా పార్కులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాధర్న చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, జిల్లా కమిటీ సభ్యుడు దశరథం, గిరిజన సంఘం మండల కార్యదర్శి అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపిరూ, ఆవాజ్, మండల కార్యదర్శి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భాస్కర్, వ్యవసాయ కార్మిక మండల ఉపాధ్యక్షుడు జల్లాపురం సురేందర్, కేవీపీఎస్, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి పి మధు, మండల కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య

**నవతెలంగాణ- కందనూలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య అన్నారు. తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం ఏవో శ్రీనివాసులుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమా న్ని ఉద్దేశించి ఆయన మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, ఫలితంగా గాయపడిన అంగవైకల్యం, అనారోగ్యం పాలైన ఎటువంటి సాయం అందడం లేదన్నారు. దేశవ్యాప్తంగా ఏఐఆర్‌టీ డబ్ల్యూఎఫ్ దేశవ్యాప్తంగా రవాణ రంగ కార్మి కులపై సర్వే చేస దాదాపు 1200పేజీలను అప్పటి ప్రధాన మం త్రికి 2007లోనే సమర్పించిందని, ఆ నివేదికని సమర్పించి15 సంవత్సరాలు దా టిన ఇప్పటివరకు నివేదికపై చర్చించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని 2019తీసుకొచ్చి మొత్తం రవాణారంగాన్ని అదేవిధంగా కార్మికులకు జిల్లా కేంద్రాల్లో పట్టణ ప్రాంతాల్లో అనువైన ప్రాంతాల్లో అడ్డా సౌకర్యాలు కల్పిం చాలని, అదేవిధంగా కేరళ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన సవారి




యాప్, తరహాయాప్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తుల కు అప్పజెప్పడంకోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టాన్ని తీసు కొచ్చి దీనిలో భాగంగా ఇన్సూరెన్స్, ఫిట్నెస్, రోడ్డుటాక్స్, లైసెన్స్, రెన్యూవల్ చార్జీలను విపరీతంగా పెంచిందన్నారు. మరోపక్క పెట్రోల్, డీజిల్ ధరలు పెరు గుతుండటంతో కార్మికులపై విపరీతమైన ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి రవాణా రంగ కార్మికులకు సంక్షే మబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, నాయకులు ఆనంద్, శివ, మహేష్, సాయి కుమార్, రాము, కాజా, శివయ్య ప్రకాష్, వినోద్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**నవతెలంగాణ- కందనూలు**

విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్ రామ్‌లాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలు ర కళాశాల క్రీడామైదానంలో ఎస్సీసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను శనివారం నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల జిల్లాస్థాయి క్రీడలను జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్‌లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ అధికారి రామ్‌లాల్ మాట్లాడుతూ.. ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో 8నుంచిపదోతరగతి వరకు చదువుతున్న 170 మంది విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని 29ఎస్సీవసతి గృహాల్లోని వి ద్యార్థులకు పరుగుపందెం, వాలీవాల్, ఖోఖో, కబడ్డీపోటీలు నిర్వహిస్తుం డగా, సుమారు 170మంది పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఉత్సాహ వం తంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిచాటాలని, వసతి గృహాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పరుగుపందెం, వాలీవాల్, ఖోఖో, కబడ్డీ, క్యారం పోటీలను టాస్‌వేసి ప్రారంభించారు. వాలీబాల్ ఆడి పోటీలను ప్రారంభించారు. సాయంత్రం గెలుపొందిన విద్యార్థులకు డీఈవో గోవింద రాజులుచే విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ సహాయ అధికారులు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, పీఈటీలు శ్రీనివాస్‌గౌడ్, రమేష్, శేఖర్ బాబు, సురేందర్ వెంకటయ్య, సీతారాం విద్యార్థులు పాల్గొన్నారు.

# మనో ధైర్యం, చిరునవ్వుతో రోగాలను జయించండి

- జిల్లా జడ్జి డి రాజేష్ బాబు

**నవతెలంగాణ -కందనూలు**

రోగులకు చిరునవ్వే జీవితంలో వెలుగు నింపుతుందని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి డి రాజేష్ బాబు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ ప్రపంచక్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా ఆస్పత్రిలో క్యాన్సర్ రోగులను పరామర్శించి పండ్లు పంపిణీ చేశారు. వారికి ధైర్యం చెప్పారు. జిల్లా జడ్జి రోగులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ చేయించుకోని ధైర్యంగా ఉండాలన్నారు. ఆస్పత్రిలో మంచి వైద్యులు ఉన్నారని, రోగులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా డాక్టర్లకు సమాచారం ఇచ్చి తగిన సహాయం పొందాలన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని, ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరామర్శించి వారి అభిప్రాయాలను సేకరించారు. కేన్సర్ వ్యాధి అంటే భయపడాల్సిన పనిలేదని, నేడు వివిధ మందులు వచ్చాయని ఆయన సూచించారు. క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పాలెం డీఎంహెచ్వో కార్యాలయంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రతి ఏటా క్యాన్సర్ సర్వైవర్స్‌డే సందర్భంగా అధికారులు వివిధ మండలాలు, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు జిల్లా జడ్జి చెప్పారు. క్యాన్సర్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పొగాకు వాడకుండా దూరంగా ఉండాలన్నారు. పండ్లు తాజా కూరగాయలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఆరో గ్యకరమైన బరువును నివారించడం శారీరకంగా దృఢంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో 12,749 మందికి పరీక్షలు నిర్వహించగా 459 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నివేదికలు వెల్లడి స్తున్నాయని ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప మాట్లా డుతూ.. క్యాన్సర్‌తో భయపడాల్సిన పనిలేదని నివారణకు సరైన



చికిత్సను తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు అన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు తాజా కూరగాయలను తీసుకోవాలని ఆమె కోరారు.

డీఎంహెచ్వో సుధాకర్ లాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 459 మంది క్యాన్సర్ వ్యాధి వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా 325 మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి బారా సోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, అదనపు పీపీ భవాని భాయ్, వైద్యులు రాజేష్ కుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**నవతెలంగాణ - తిమ్మాజిపేట**

మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ప్రవీణ్‌కుమార్, కలెక్టర్‌గా నందిని, డీఈవోగా అఖిల, ఎంఈవోగా అజయ్, డిప్యూటీ కలెక్టర్‌గా ఐదుమంది, పీఈటీలుగా 50మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠాలు చక్కగా బోధించిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి



**నవతెలంగాణ- అచ్చంపేట**

పట్టణంలో ఓ ఫంక్షన్‌లో స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న క్యాన్సర్ అవగాహన సదస్సుకు ప్రభుత్వ అధికారులను, మహిళా సంఘాలను, అంగన్వాడీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులతో పిలవడం దేనికి సంకేతమని జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్‌కు ప్రభుత్వ అధికారులకు సంబంధం ఏమిటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య యాదవ్ ప్రశ్నించారు. శనివారం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. రాజకీయ అధికార దురుద్దేశంతోనే గువ్వల బాలరాజు ఈ అవగాహన సదస్సుకు నాలుగో తరగతి సిబ్బందిని రమ్మనిచెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీరు చేస్తున్న అవగాహన సదస్సుకు ఎవరు వ్యతిరేకం కాదని ప్రభుత్వ సంస్థల పరిధిలో పనిచే అధికారులను ఆహ్వానించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏ శాఖల నుంచి ఎవరెవరో అధికారులు, మహిళా సంఘాల సమైక్య నుంచి వెళ్తున్నటువంటి వారిపై ఆయా సంబంధిత జిల్లా అధికారులకు శనివారం ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ హరిచంద్ర, కౌన్సిలర్ గౌరీ శంకర్, రామనాథం, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే మర్రి

- ఎంపీటీసీ ఆర్ రమేష్
- సామూహిక వివాహాల పత్రికల పంపిణీ



**నవతెలంగాణ- తెలకపల్లి**

నిరుపేద కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఉన్నారని ఎంపీటీసీ, కమ్మరెడ్డిపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆర్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించే సామూహిక వివాహల ఆహ్వాన పత్రికలను శనివారం మండలంలోని కమ్మరెడ్డి పల్లిలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేదలకు పెద్దన్నగా ఉంటూ వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను అందిస్తూ అన్ని రకాల వసతులు ఏర్పరిచి ఈ సామూహిక వివాహాలను చేయడం ఎంతో ఆనందించదగిన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సామూహిక వివాహాలకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుల్తాన్, ఉపసర్పంచ్ జానకి రామ్‌రెడ్డి, మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి భరత్, వార్డుసభ్యులు శివ, సోషల్ మీడియా ఇన్చార్జ్, భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నుంచి ప్రాణాలు రక్షించుకోండి



**నవతెలంగాణ- బిజినేపల్లి**

మత్తు పానీయాలు, సిగరెట్, గుట్కా వంటి ప్రమాదకరమైన మత్తు పానీయాలకు దూరంగా ఉండి క్యాన్సర్ బారిన పడకుండా తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని రావేప్ విద్యార్థినులు ప్రజలకు సూచించారు. శనివారం ప్రపంచక్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఖానాపూర్‌లో కృషివిజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో రావేప్ విద్యార్థినులు ర్యాలీ నిర్వహించి క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిత్రపటాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుట్కా వంటి మత్తు పదార్థాలను తీసుకోవడం ద్వారా నోరు చెడి క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, తమ జీవితాలను నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు మౌనిక, శివాని, రామాంజలి, రమాదేవి, అనూష, రుచిత, సాయిప్రసన్న, భూమిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

- ఎంఈవో రామారావు




**నవతెలంగాణ- బల్మూరు**

విద్యార్థులు ఉన్నత ఆశయంతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా చదువులు కొనసాగించాలని ఎంఈవో రామారావు అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ఉన్నత ఆశయంతో విద్యార్థులు చదివి నప్పుడే తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థాకి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో లలిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా

**తాడూర్** : మండలంలోని శనివారం బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 2018 ఎన్నికల హామీలైన నియోజకవర్గంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికీ డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తామనే సొంత స్థలం ఉండి అర్హులైన వారికీ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంకోసం రూ.5ల క్షల నుంచి 6లక్షలు ఇస్తామని, రైతులకు 1లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామనే ఎన్నికల హామీల అమలుకోసం మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ఇండ్లు లేని నిరుపేదలు, యువత రైతులు పెద్ద ఎత్తున్న తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు శ్రీరాములు, బాలనాగులు, అంజీ, మల్లేష్, బీమయ్య, స్వామి, శ్రీశైలం వెంకటేష్, రామ్ పాల్గొన్నారు.



## పీడీఎస్‌యూ నాయకుల అరెస్ట్




నవ తెలంగాణ -ఊట్కూర్
బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని నేడు జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో శనివారం పీడీఎస్‌యూ మాజీ నాయకులు ఈశ్వర్, జిల్లా నాయకులు హన్మంతు, బసవరాజ్, శ్రీకాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించినట్లు పీడీఎస్‌యూ మాజీ నాయకులు ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలు ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్‌ను విడుదల చేయలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న కార్మికుల వేతనాల పెంపు

- హర్షం వ్యక్తం చేసిన నాయకులు

నవ తెలంగాణ- కృష్ణ
తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేసిన పోరాటల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచిందని ఈ వేతనాలు పెంపుపై సీఐటీయూ జిల్లా కో- కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ శాసన సభలో ఇచ్చిన మధ్యాహ్నకార్మికుల వేతనాల పెంపు 400 నుంచి 2500 వరకు పెంచారని, కేంద్ర ప్రభుత్వం తన మాటగా రూ. 3600 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్నభోజన కార్మికుల కు యూనిఫామ్‌తోపాటు ఇన్సూరెన్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన..



నవతెలంగాణ- మరికల్
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన కార్యక్రమంతో పాటు పలు సమస్యలప గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి .వెంకటేష్ మాట్లాడుతూ.. పెంచిన రూ. 3000 వేతనానికి జీవో విడుదల చేసి తక్షణమే చెల్లించాలన్నారు. విద్యార్థులకు ఇచ్చే కోడిగుడ్లను రాష్ట్ర ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా రూ. 25వేలు, మిస్ చార్జీలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. డిసెంబర్ 2021 నుంచి ఎస్సీ, ఎస్టీ పేరుతో ఉన్న వంట బిల్లులు బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజనానికి గ్యాస్ సిలిండర్‌లను రాష్ట్ర ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. మధ్యాహ్న భోజనంను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వంట కార్మికులకు సంవత్సరానికి రెండు చేతుల యూనిఫాంలు, చీరలను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కులాల పేరుతో కాకుండా అందరికీ ఒకే విధంగా బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ నెల 8న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో మహాధర్నను విజయవంతం చేయాలని, కార్మికులను ఈ ధర్నా కార్యక్రమానికి కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తిరుపతమ్మ ,అనిత, రాధమ్మ లక్ష్మీ దేవమ్మ, భాగ్యమ్మపాల్గొన్నారు.

## ఆకస్మికంగా ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్
అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆస్పత్రిలోని వార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రులకు వస్తున్న రోగుల వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనంలోకి (ఎస్.ఎన్.సీ) స్పెషల్ న్యూ నేటల్ కేర్ యూనిట్ యూనిట్ తరలించడానికి అవసరమైన సదుపాయాలపై సిబ్బందితో ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణులపై సిబ్బంది పనితీరు మార్చుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మఒడి నమోదు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్‌తోపాటు ఆర్డీవో పాండునాయక్, తహసిల్దార్ కృష్ణయ్య, వైద్యులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ- వంగూరు
మండలంలోని మాచినోళ్లపల్లి గ్రామానికి చెందిన ఆర్యపల్లి సునీల్ రోడ్డు ప్రమాదంలో మృతి(23) చెందిన సంఘటన చోటు చేసుకున్నది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి కల్వకుర్తికి వెళ్లి ఫోను రిపేరు చేయించుకొని సునీల్ తన స్నేహితుడు ఇద్దరు కలిసి తన స్వగ్రామమైన మాచినోనిపల్లి గ్రామానికి వస్తుండగా తాండ్ర గేటు సమీపంలో రోడ్డు ప్రమాదంలో సునీల్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పం చ్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్స్ సభ్యులు అమీద్, సంపత్, రాజేం దర్‌రెడ్డి, మందరాజేందర్‌రెడ్డి, రాజగోపాల్, రమేష్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

నవ తెలంగాణ- ఊట్కూర్
ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ప్రభుత్వం యొక్క లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ఈశ్వర్ దేవాలయం పక్కన సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ కుమార్‌కు డాక్టరేట్

నర్వ :తమిళనాడు రాష్ట్రం ఊటీలో "గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ" ఆధ్వర్యంలో ట్రైబల్ మీటింగ్ హాల్‌లో గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ అవార్డుల కార్యక్రమంలో మండల పరిధిలోని రాయికోడ్ గ్రామనివాసి కల్వకుర్తి మండలం తిమ్మరాజుపల్లి యూపీఎస్ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న కందుకూరి అశోక్‌కుమార్‌కు సామాజిక సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ అవార్డును పొందారు. సామాజిక సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ ఛాన్సలర్, మాజీ ఐఏఎస్ అధికారి సంపత్‌కుమార్, మాజీ కేరళ డీజీపీ పులకేశి, పలువురు సామాజిక వేత్తల చేతులమీద అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. అవార్డులు పొందిన వారు సమాజంలో బాధ్యతగా ఉండాలని, సామాజిక సేవలు కొనసాగించాలని, కులం, మతం, ప్రాంతీయ వివక్షకు దూరంగా ఉండాలని, దేశ అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. గౌరవ డాక్టరేటు పొందడంపై అశోక్ కుమార్‌కి రాయికోడు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎం శంకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, యువజన సంఘం సభ్యులు కే శ్రీనివాసులు, గోపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# 'ప్రైవేట్' కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

నవతెలంగాణ- నర్వ
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడంతో పాటునాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రాయికోడు గ్రామంలో మనఊరు -మనబడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన అదనపుగది, కిచెన్ షెడ్లు, టాయిలెట్స్‌లను సర్పంచ్ సుశీల ఆధ్వర్యంలో ఎంపీపీ కే జయరాములు శెట్టి తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు సీఎం కేసీఆర్ మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పాఠశాలలను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలలో నీటి సౌకర్యంతోపాటు టాయిలెట్లు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించడం, మరమ్మతులు చేయడం, కిచెన్లు ఏర్పాటు, శిథిలమైన గదుల స్థానంలో కొత్తక్లాస్ రూంలు ఏర్పాటుచేయడం, డిజిటల్ విద్య వంటి వాటని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యకు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీంతోనే దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి లియాకత్ అలీ, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, విండో ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండ్ల చిన్నయ్య, ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ప్రభుత్వ అధికారులు, బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల నాయకులు మ్యతరి గోపాల్, గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్, స్వామి, జబ్బార్ పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిన బడ్జెట్

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి

నవతెలంగాణ- నారాయణపేట టౌన్
పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2023 బడ్జెట్లో ఇటువంటి కాలంలో లేవనెత్తిన దాదాపు అన్ని విద్యారంగా అవసరాలను మరియు దేశ విద్యార్థుల సంస్థల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విస్మరించిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2023బడ్జెట్లో నిర్దిష్ట ప్రకటన బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. ప్రభుత్వ విద్యపై ఉన్న నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి ప్రభుత్వ విద్య అనే పదాన్ని ప్రస్తావించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం విద్యా ప్రభుత్వ బాధ్యతానే భావన నుంచి ప్రభుత్వం తప్పుకుంటున్నట్లు ఉంది అని తెలిపారు. గత బడ్జెట్లో విద్యారంగానికి 2022-23 బడ్జెట్లో అంచనా మొత్తం 2.64 శాతం కేటాయింపు చేస్తే ఈ బడ్జెట్లో అంచనాలలో 2.50 శాతం కేటాయింపు చేస్తే ఈ బడ్జెట్ అంచనాలలో తగ్గిందని జీడీపీలో 3శాతం కూడా హామీ ఇవ్వలేదని అన్నా రు. నూతన విద్యావిధానం అమలు చేయడానికి వాగ్దానం చేసిన దానిలో సగం మాత్రమే జాతీయ విద్యామిషన్‌కు బడ్జెట్లో 600కోట్లు కేటాయించారని అన్నారు. విద్యా సాధికారతకోసం గత బడ్జెట్ నుంచి 826 కోట్లు చేశారని ప్రస్తుతం దాని ప్రస్తావన లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క అత్యంత విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌పై ఎస్ఎఫ్ఐ అత్యంత తీవ్రమైన నిరసన తెలియజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేంద్ర విద్యాసంస్థలకు నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఐఐటీహైదరాబాద్ మన బీసీ లాంటి విద్యా సంస్థల అభివృద్ధి కోసం తగిన బడ్జెట్ లేదని, తెలంగాణ విద్యారంగానికి తీవ్ర నిర్లక్ష్యం చేయడానికి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సుశీల, ఉపాధ్యక్షుడు కాశి, సహాయ కార్యదర్శి రవి, జిల్లా నాయకులు నరేష్, పవన్, వెంకటేష్, అక్షిత్ పాల్గొన్నారు.




# కనుల పండువగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి
మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లో శ్రీదేవి, భూదేవి వెంకటేశ్వర్ల స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులతో నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని చూడడానికి పెద్దకొత్తపల్లి, సాతాపూర్, జొన్నలబోగుడ, వెన్న చర్ల,పెద్దకారుపాముల, నక్కలపల్లి ,కోడేరు మండలంలోని తీగలపల్లి, బాబాయిపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, పాల్గొని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, పాడిపంటలతో సంతో షంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వన్నోజుల సత్యం, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, స్థానిక ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, వెన్న చర్ల ఎంపీటీసీ రవికుమార్, చిన్నపరావుపల్లి ఎంపీ టీసీ రామచంద్రయ్య, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, హర్షన్న యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, మేకల చంద్రయ్య యాదవ్, ఎంపీటీసీ బద్య నాయక్ , పలు గ్రామాల భక్తులు ,ప్రజా ప్రతినిధులు ,పలు పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం, బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ- ఊట్కూర్
ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎస్ఆర్ఈజీఎస్ 2023-24 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌ను కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు సలీం, చెన్నప్ప మాట్లాడుతూ.. 2005 ఆగస్టు 23 నుంచి ఎన్ ఆర్ఐజీఎస్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికుల కోసం ఉన్నచోటే పని కల్పించేందుకు ప్రవేశపెట్టిన పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ కార్మికులకు పని దినాలను తగ్గిస్తూ వస్తున్నదన్నారు. గత 2020 రెండు ఇరవై మూడు సంవత్సరమున 98 కోట్ల రూపాయలు కేటాయించగా 23 -24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 89 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు కేటాయించినవి ఖర్చు చేయకుండా వేలకోట్ల రూపాయలు ఇతర బడా కంపెనీలకు వాడుతున్నారని ఆలోచించారు. జాబ్‌కార్డుల ఆధారంగా రెండు లక్షల 60 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సలీం, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నప్ప, జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు, మండల నాయకుల వడ్డే మహాదేవ్, అశోక్, కృష్ణ, రాజు, రాంజీ, వ్యవసాయ కార్మిక ప్రతినిధులైన అవుసలోనిపల్లి, పెద్దపుర్ల, పులిమామిడి, పగిడిమారి, వల్లంపల్లి గ్రామాల కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపక శక్తి పెంపొందించడం కోసమే యోగా

- పతాంజలి యోగ అధ్యక్షుడు అల్వాల అర్జున్ గౌడ్

నవతెలంగణ- పెంట్లవెల్లి
మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా పతాంజలి యోగ అధ్యక్షుడు అల్వాల్ అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు యోగపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక అభివృద్ధికోసం విద్యార్థులు చదువుపై శ్రద్ధ కొనసాగడం కోసం ప్రతిరోజు సూర్య నమస్కారాలు చేయడంతో నాడీ వ్యవస్థ బలపడి ఏకాగ్రత వస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రాణాయం చేయడం వలన జ్ఞాపకశక్తి పెరిగి చదువుపై అనుకున్న లక్ష్యాన్ని చేరడంకోసం యోగాను దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా జాగింగ్, సూర్య నమస్కారాలు, మండుకాసం, వజ్రాసనం, సర్వం గాసం ప్రాణా యాయంలో అనులోమ విలోమం బ్రాహ్మరి, ధ్యానం మొదలగు వాటిగురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయులు షాహిన్‌బేగం, కవిత, రాదా బాయి, రేవతి తదితరులు పాల్గొన్నారు.



## మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

- ఈపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

నవ తెలంగాణ- ఊట్కూర్
విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజ కవర్గ శాసనమండలి అభ్యర్థి పి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. శనివారం మండలపరిధిలోని బిజ్వార్ జెడ్పీ హెచ్ఎస్, ఉట్కూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాల, పులిమామిడిలో కేజీబీవీ పాఠశాలలో సందర్శించి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో 17ఏళ్లుగా మండల, డివిజన్ స్థాయి పర్యవేక్షణ అధికారులు లేరన్నారు. 7ఏళ్లుగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతులులేక ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లులేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక పలు పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్స్, బదిలీలు పారదర్శకంగా జరపాలని, అక్రమ బదిలీలను రద్దు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. 317జీవో విద్యాశాఖలో ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. ప్రభుత్వాలు కొత్త సమస్యలను తెరమీదికి తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు -మనబడి పనులను నాణ్యతగా పాటిస్తూ నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చట్టసభలో సామాన్యుడి పక్షాన నిలబడి ప్రభుత్వంతో పోరాటం చేసే పటిమగల అభ్యర్థి పాపన్న మాణిక్‌రెడ్డిని గెలిపించి శాసనమండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాలాజీ, ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే భీమయ్య, ఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్
జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం ఆర్మ్డు రిజర్వ్ పోలీసులు, సర్కిల్ పోలీసులకు వీక్లీ పరేడ్ కార్యక్రమం ఆర్ ఐ డేవిడ్ విజయ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలని, శాంతి భద్రతలు పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని, పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజల మన్ననలు పొందేవిధంగా విధులు నిర్వహించాలన్నారు. పరేడ్ నిర్వహించడంతో శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని ప్రతిరోజూ తాము నిర్వహించే విధుల గురించి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీసులు విధులు నిర్వహించే సమయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన సర్వేస్ కు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ లు ఆర్మ్డు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కృష్ణ
మండలం పోలీస్ స్టేషన్‌లో ఎస్పీఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఇతర వర్టికల్ సిబ్బందికి, సీఐ సమక్షంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సీతయ్య మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్, విచారణ (ట్రయల్)లోని సమయంలో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్, సమన్స్ డ్యూటీ ఆఫీసర్, వారంట్ డ్యూటీ ఆఫీసర్స్ కోర్టులోని వివిధ అధికారులను సమన్వయపరుస్తూ సాక్షులు, నిందితులు కోర్టులో హాజరగునట్లు విధులు నిర్వర్తించి తద్వారా కేసుల విచారణ త్వరితగతిన విజయవంతంగా పూర్తిచేసేందుకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లికార్జున్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ -నారాయణపేట టౌన్
జిల్లా కోర్టులో శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ) ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి శనివాస్ మాట్లాడుతూ.. క్యాన్సర్ బాధితులకు వారి ధైర్యమే మనోధైర్యం అని తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ వ్యాధికి మనోధరమే దానికి మందు అని బాధితులకు చేతనిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రామ్ మనోహర్ రావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సురేష్ కుమార్, ఏజీపీసతీష్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలనుప్రజల్లోకి తీసుకెళ్లాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్‌ఆచారి

నవతెలంగాణ - తెలకపల్లి
కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్ ఆచారి అన్నారు. శనివారం మండలంలోని యోగ భవనంలో మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్రచారి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు తెలంగాణలో బీజేపీ అధికారంలో రావాలంటే గ్రామ స్థాయిలో బూత్ కమిటీ పటిష్టత చేయడానికి 3 బూతులకు ఒకశక్తి కేంద్ర ఇన్చార్జిగా సహించార్జిగా నియమిస్తూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ పార్టీ పటిష్టతకు కృషిచేస్తూ బూతు అధ్యక్షులు కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్ ఆచారితోపాటు అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కొండా నాగేష్, కోశాధికారి యుగేందర్, మాజీ పార్లమెంటు కన్వీనర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి బాపుసాగర్, సీనియర్ నాయకులు కృష్ణ, రాజు, పరుశరాములు, శ్రీశైలం, నిరంజన్, నరేష్, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రావు, సురేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



నవ తెలంగాణ -ఊట్కూర్
మండల పరిధిలోని పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఎడవెల్లి గ్రామాల్లో ఈజీఎస్ పథకంకింద జరిగే ఉపాధిహామీ పనులను శనివారం ఎంపీడీవో కాళప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా పనిప్రదేశంలో ఎంత మంది ఉన్నారు పని విధానం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎల్లయ్య, ఈసీ శ్రీనివాస్‌తోపాటు ఉపాధికూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పాత గొడవలే ప్రాణానికి ముప్పు తెచ్చింది..

- సీఐ వెంకటేశ్వర్ గౌడ్

నవతెలంగాణ- ఉండవల్లి
మండలంలో మధుసూదన్‌రెడ్డి, రఘునందన్‌గౌడ్ మధ్యన నాలుగు సంవత్సరాల క్రితం పాత గొడవలు ఉండేవి. ఆ గొడవల బాధ భరించలేక మధుసూదన్‌రెడ్డి కర్నూల్లో నివాసం ఉండేవాడు. రఘునందన్‌గౌడ్ తరచుగా అప్పుడప్పుడు ఫోన్‌చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని శాంతినగర్ సీఐ వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం పోలీసు వివరాల ప్రకారం.. మధుసూదన్‌రెడ్డి ఉండవెల్లికి శుక్రవారం రావడంతో రఘునందన్‌గౌడ్ తన ముగ్గురు స్నేహితులు కలిసి మందు దుకాణానికి వెళ్లారు. మందు సేవించుకుంటూ ఆడవాళ్లని గురించి అసభ్యంగా మాట్లాడడం మొదలు పెట్టడంతో గొడవ మొదలైంది. వెళ్లిపోతుండగా రఘునందన్‌తో పాటు మిగతా ముగ్గురు కట్టెలతో కొట్టడంతో గొడవలు చేసినట్లు సీఐ తెలిపారు. రాత్రి 11గంటలకు నలుగురు కలిసి బలంగా తలమీద కొట్టడంతో టోల్గేట్ దగ్గర పడిపోయినట్లు వారు తెలిపారు. సమీపంలోని వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియడంతో హుటా హుటాను వచ్చి ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు. అప్పటికే చనిపోయిన మృతి చెందినట్లు నిర్ధారించినట్లు వైద్యులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల భార్య ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం చేసి శివాన్ని బంధువులకు అప్పగించినట్లు వారు పేర్కొన్నారు. విచారణలో ఏఎస్ఐ అయ్యన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.